**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.24-06-2026న బుధవారం ఉదయం గం.11-00 లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశము**

***

1/9- విజయవాడ నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగములో కౌన్సిల్ వారి తీర్మానము MC/2024-2025/421, Dt:29-11-2024 నందు నగరములో పారిశుద్ధ్య నిర్వహణ కొరకు APCOS పారిశుద్ధ్య కార్మికులలో మరణించిన మరియు అనారోగ్య సమస్యల కారణంగా విధులు నిర్వహించలేని APCOS పారిశుధ్య వర్కర్ల స్థానములో దరఖాస్తు చేసుకున్న 150 మంది వారసులను PO(UCD) వారి ద్వారా DWCUA/CMEY స్వయం సహాయక సంఘాలుగా ఏర్పరిచి ఒక సంవత్సర కాలము పాటు ఒక్కొక్కరికి నెలకు వేతనం రూ.21,000/- + యాజమాన్యపు వాటాగా ESI 3.25% + EPF 13% = రూ.23,633/-లు చెల్లించుటకుగాను మరియు సంవత్సరానికి అగు ఖర్చు రూ.4.40 కోట్లు రూపాయలను విజయవాడ నగర పాలక సంస్థ జనరల్ ఫండ్ నుండి ఖర్చు చేయుటకు గాను గౌరవ కౌన్సిల్ వారు ఆమోదించియున్నారు.

సదరు కౌన్సిల్ వారి తీర్మానము ఆధారముగా వివిధ దశలలో సదరు 150 మందిని PO(UCD) వారి ద్వారా స్వయం సహాయక సంఘాలుగా ఏర్పరిచి వారిని మూడు సర్కిళ్లలలో ది: 01-04-2025 నుండి విడతల వారీగా నియమించడం జరిగినది. సదరు పారిశుధ్య కార్మికుల కాలపరిమితి ది: 31-03-2026 నాటికి ముగిసినది.

ఆతదుపరి నగరములో పారిశుధ్య అవసరముల దృష్ట్యా 150 మంది పారిశుధ్య కార్మికుల యొక్క కాల పరిమితిని కౌన్సిల్ వారి తీర్మానము MC/2025-2026/668, Dt:11-03-2026 ద్వారా మరియొక మూడు నెలల కాలము పాటు అనగా ది:01-04-2026 నుండి ది: 30-06-2026 వరకు ఒక్కొక్క వర్కర్ కి నెలకు వేతనం రూ.21,000/- + యాజమాన్యపు వాటాగా ESI 3.25% + EPF 13% =రూ.23,633/-లు చెల్లించుటకు మరియు నెల ఖర్చు రూ.35.45 లక్షలు మరియు మూడు నెలల కాలమునకు రూ.1.06 కోట్ల రూపాయలను విజయవాడ నగర పాలక సంస్థ జనరల్ ఫండ్ నుండి ఖర్చు చేయుటకుగాను కౌన్సిల్ వారు ఆమోదించియున్నారు. సదరు 150 మంది వర్కర్ల యొక్క కాలపరిమితి 30-06-2026తో ముగియుచున్నది.

నగర ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పారిశుధ్య పనులను నిర్వహించవలసి యున్నందున మరియు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2026 ప్రకారం ఇంటి వద్ద ప్రతినిత్యము సేకరించిన చెత్తను తడి మరియు పొడి చెత్తగా విభజించి డంపింగ్ యార్డుకు తరలించవలసి ఉన్నందున మరియు ప్రతి శానిటరీ డివిజన్ యందు ప్రతిరోజు అనారోగ్య సమస్యల వలన మరియు ఇతర వ్యక్తిగత కారణాల చేత సుమారు 300 మంది వరకు పారిశుధ్య కార్మికులు విధులకు హాజరుకావుటలేదు. అదే విధముగా ఈ సంవత్సర కాలంలో 161 మంది పారిశుధ్య కార్మికులు అరవై సంవత్సరముల వయో కాల పరిమితి అయినందున పదవీవిరమణ చేసినందున మరియు 84 మంది APCOS పారిశుధ్య వర్కర్లు మరణించినందువలన వర్కర్ల కొరత వల్ల డివిజన్లలో పారిశుధ్య పనులు నిర్వహణ కష్టతరముగా వున్నది.

కావున పై తెలిపిన కారణముల దృష్ట్యా సదరు 150 మంది పారిశుధ్య కార్మికుల యొక్క కాల పరిమితిని మరియొక ఆరు నెలల పాటు అనగా 01-07-2026 నుండి 31-12-2026 వరకు ఒక్కొక్క వర్కర్ కి నెలకు వేతనం రూ.21,000/- + యాజమాన్యపు వాటాగా ESI 3.25% + EPF 13% = రూ.23,633/-చెల్లించుటకు మరియు నెల ఖర్చు రూ.35.45 లక్షలు మరియు ఆరు నెలల కాలమునకు రూ.2.13 కోట్ల రూపాయలను విజయవాడ నగర పాలక సంస్థ జనరల్ ఫండ్ నుండి ఖర్చు చేయుటకుగాను గాను గౌరవ కౌన్సిల్ వారి ఆమోదము కోరుచున్న ఈ ఆఫీసు వారి సూచనను చదవటమైనది.

(Rc.F15-119457/2024)

సెక్రటరీ, 24/6/26
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టర్, NTR జిల్లా వారికి.

నకలు: అందరు అధికారులకు,
,, : కమీషనరు గారి టేబుల్ నకు,
,, : నోటీసు బోర్డునకు.

**పుర పరిపాలనా శాఖ**

నుండి:
శ్రీమతి కె. వసంతలక్ష్మి, బి.కామ్.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు కలెక్టర్, NTR జిల్లా వారికి.

**ఆర్ సి. ఎమ్2-103325/2021, తేది: 24-06-2026**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – కౌన్సిల్ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

దీ.24-06-2026 ఉదయం గం.11-00 లకు జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశపు తీర్మానము పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంట్ లకు.

" : కమీషనరు గారి టేబుల్ నకు.

**దీ.10-06-2026న జరిగిన కౌన్సిల్ సమావేశపు తీర్మానము**

| | |
|---|---|
| 1 / 9 | ఆమోదించడమైనది. |

సం./- డా. జి. లక్ష్మీశ,
ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు కలెక్టర్, NTR జిల్లా.

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.